## 197వ అధ్యాయం

## ١٩٧ - بَابُ تَخْفِيفِ رَكْعَتَي الْفَجْرِ وَبَيَانِ مَا يُقْرَأُ فِيهِمَا، وَبَيَانِ وَقْتِهِمَا

## ఫజ్ర్ వేళ సున్నత్ నమాజును తేలికగా, సంక్షిప్తంగా చేయాలి, ఇంకా ఆయా రకాతుల్లో ఏ సూరాలు పఠించాలి, ఏ వేళప్పుడు ఆ నమాజు చేయాలి అనే విషయాల గురించి....

١١٠٤ - عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا أَنَّ النَّبِيَّ ﷺ كَانَ يُصَلِّي رَكْعَتَيْنِ خَفِيفَتَيْنِ بَيْنَ النِّدَاءِ وَالإِقَامَةِ مِنْ صَلاةِ الصُّبْحِ. متفقٌ عليه. وفي روايةٍ لَهُمَا: يُصَلِّي رَكْعَتَي الفَجْرِ، إذا سَمِعَ الأَذَانَ فَيُخَفِّفُهُمَا حَتَّى أَقُولَ: هَلْ قَرَأَ فِيهِمَا بِأُمِّ القُرآنِ! وَفِي رِوَايَة لمسلم: كَانَ يُصَلِّي رَكْعَتَي الفَجْرِ إِذَا سَمِعَ الأَذَانَ وَيُخَفِّفُهُمَا. وفي روايةٍ: إِذَا طَلَعَ الفَجْرُ.

1104. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం: దైవప్రవక్త (సల్లం) ఉదయపు నమాజ్‌వేళ అజాన్‌కు- ఇఖామత్‌కు మధ్య సంక్షిప్తంగా రెండు రకాతుల నమాజ్ చేసేవారు. (బుఖారీ-ముస్లిం)

బుఖారీ - ముస్లింలలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: దైవప్రవక్త (సల్లం) ఫజ్ర్ వేళ రెండు రకాతుల (సున్నత్) నమాజ్ చేసేవారు. అజాన్ వినగానే వాటిని చాలా సంక్షిప్తంగా చేసే వారు. ఆ నమాజు చూస్తుంటే నాకు, అసలు ఆయన ఆ రకాతుల్లో ఫాతిహా సూరా పఠించారా లేదా అనిపించేది.

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: అజాన్ వినగానే ఆయన తేలికగా రెండు రకాతుల నమాజ్ చేసే వారు. ఇంకొక ఉల్లేఖనంలో ఉషోదయం అయినప్పుడు అని ఉంది.

*(సహీహ్ బుఖారీలోని నమాజ్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

"తేలికగా" అంటే ఫజ్ర్‌వేళ చేసే సున్నత్ నమాజులోని ఖియామ్, ఖిరాత్, రుకూ, సజ్దా మొదలగు విధుల్ని సుదీర్ఘంగా కాకుండా సంక్షిప్తంగా నెరవేర్చేవారన్నమాట. ఎందుకంటే ఆ తర్వాత ప్రజలకు ఫర్జ్ నమాజ్ చేయిస్తారు. అందులో ఎలాగూ సుదీర్ఘ ఖుర్‌ఆన్ పారాయణం చేయవలసి ఉంటుంది. కనుక ఆయన సున్నత్ నమాజును సంక్షిప్తంగా చేసి ఫర్జ్ నమాజుకు సన్నద్ధులయ్యేవారు. ఫజ్ర్ వేళ అజాన్ ఇవ్వగానే దైవప్రవక్త (సల్లం) సున్నత్ నమాజ్‌కు ఉపక్రమించేవారంటే, ఆ నమాజు పట్ల ఆయనకు ఎంతటి శ్రద్ధాసక్తులు ఉండేవో అర్థమవుతోంది.

١١٠٥ ـ وعَنْ حَفْصَةَ رَضِيَ اللهُ عَنْها أَنَّ رسولَ اللهِ ﷺ، كَانَ إذا أَذَّنَ المُؤَذِّنُ للصُّبْحِ، وَبَدَا الصُّبْحُ، صَلَّى رَكْعَتَيْنِ خَفِيفَتَيْنِ. متفقٌ عليه. وفي روايةٍ لمسلم: كانَ رسولُ اللهِ ﷺ، إذا طَلَعَ الفَجْرُ لا يُصَلِّي إلَّا رَكْعَتَيْنِ خَفِيفَتَيْنِ.

1105. హజ్రత్ హఫ్సా (రజి.అన్‌హా) కథనం: ముఅజ్జిన్ ఉదయపు నమాజ్ కోసం అజాన్ ఇస్తాడు, ఉదయం వేళ ప్రారంభమవుతుంది. అప్పుడు దైవప్రవక్త (సల్లం) సంక్షిప్తంగా రెండు రకాతుల నమాజు చేసేవారు.

(బుఖారీ-ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: దైవప్రవక్త (సల్లం) ఉషోదయం అయినప్పుడు తేలికపాటి రెండు రకాతులు తప్ప మరే ఇతర నమాజు చేసేవారు కాదు.

*(సహీహ్ బుఖారీలోని నమాజ్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

పై హదీసు ద్వారా బోధపడేదేమిటంటే, ఫజ్ర్ యొక్క సున్నత్ నమాజును ఉషోదయం అయిన తర్వాతే చేయాలి. ఉషోదయానికి ముందు చేయకూడదు. ఇంకా ఆ నమాజును సంక్షిప్తంగా, తేలికగా చేసుకోవాలి. ఆ నమాజును తేలికగా చేసుకుంటే, ఆ తర్వాత ఫజ్ర్ నమాజును నూతనోత్సాహంతో, అత్యంత భక్తిశ్రద్ధలతో చేసుకోవచ్చు.

1106. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) రాత్రి (తహజ్జుద్) నమాజు రెండేసి రకాతుల చొప్పున చేసేవారు. చివరి జామున వితర్ నమాజు ఒక రకాత్ చేసేవారు. (ఆ తర్వాత) ఉదయపు నమాజ్‌కు ముందు రెండు రకాతుల (సున్నత్) నమాజ్ చేసేవారు. (దాన్ని ఎంత త్వరగా చేసేవారంటే) ఆయన చెవులకు ఇఖామత్ వినపడుతుందేమోననిపించేది. (బుఖారీ-ముస్లిం)

١١٠٦ - وعَنِ ابنِ عُمَرَ رَضِيَ اللهُ عَنهُمَا قالَ: كَانَ رَسولُ اللهِ ﷺ يُصَلِّي مِنَ اللَّيلِ مَثْنَى مَثْنَى، وَيُوتِرُ بِرَكْعَةٍ منْ آخِرِ اللَّيلِ، وَيُصَلِّي الرَّكْعَتَينِ قَبلَ صَلاةِ الغَدَاةِ، وَكَأَنَّ الأذانَ بِأُذُنَيهِ. متفقٌ عليه.

*(సహీహ్ బుఖారీలోని విత్ర్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం) ఫజ్ర్ వేళ రెండు రకాతుల సున్నత్ నమాజును చాలా త్వరగా చేసేవారు. ఏ విధంగానయితే ఇఖామత్ పలుకులు వినపడుతూ ఉండి, ఫర్జ్ నమాజును తొలివేళలో చేసే అవకాశం చేజారిపోతుందేమోనన్న భయంతో, నఫిల్ నమాజుల్ని వడివడిగా చేస్తారో ఉదయపు రెండు రకాతుల సున్నత్ నమాజును కూడా అదే విధంగా చేసేవారాయన.

ఈ హదీసు ద్వారా బోధపడే విషయాలు ఏవంటే; రాత్రిపూట నఫిల్ నమాజులు రెండేసి రకాతుల చొప్పున చేయాలి. వితర్ నమాజు ఒక రకాత్ అయినా చేయవచ్చు. ఫజ్ర్ వేళ అజాన్ ఇవ్వగానే సున్నత్ నమాజ్ చేసుకోవాలి. అందులోని రకాతుల్ని సంక్షిప్తంగా నెరవేర్చాలి.

1107. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) ఫజ్ర్ వేళ రెండు రకాతుల్లోని మొదటి రకాతులో అల్‌బఖరా సూరాకు సంబంధించిన 'ఖూలూ ఆమన్నా బిల్లాహి వమా ఉన్‌జిల ఇలైనా' అనే ఆయతును

١١٠٧ - وعَنِ ابنِ عباسٍ رَضِيَ اللهُ عَنهُمَا أَنَّ رَسُولَ اللهِ ﷺ، كَانَ يَقْرَأُ في رَكعَتَي الفَجرِ في الأُولَى مِنهُمَا: ﴿قُولُوٓا ءَامَنَّا بِٱللَّهِ وَمَآ أُنزِلَ إِلَيۡنَا﴾ الآية الَّتي في البَقَرة، وفي الآخِرَةِ مِنهُمَا: ﴿ءَامَنَّا بِٱللَّهِ وَٱشۡهَدۡ بِأَنَّا مُسۡلِمُونَ﴾. وفي روايةٍ:

في الآخرةِ التي في آلِ عِمرانَ: ﴿ تَعَالَوْاْ إِلَىٰ كَلِمَةٖ سَوَآءِۭ بَيۡنَنَا وَبَيۡنَكُمۡ ﴾ رواهما مسلم.

చివరి వరకు పఠించేవారు. రెండో రకాత్‌లో 'ఆమన్నా బిల్లాహి వష్‌హద్ బిఅన్నా ముస్లిమూన్' (అంటే 'ఫలమ్మా అహస్స ఈసా మిన్‌హుముల్ కుఫ్‌ర ఖాల మన్ అన్‌సారీ ఇలల్లాహ్- ఆలి ఇమ్రాన్-52) ఆయతును చివరి వరకు పఠించేవారు.

వేరొక ఉల్లేఖనం ప్రకారం రెండో రకాత్‌లో ఆలి ఇమ్రాన్ సూరాలోని 'తఆలౌ ఇలా కలిమతిన్ సవాయిన్ బైననా వ బైనకుమ్' అనే ఆయతును పఠించేవారు. (పై రెండు ఉల్లేఖనాలూ ముస్లింలోనివే)

*(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)*

١١٠٨ ـ وَعَنْ أَبي هُريرةَ رَضِيَ اللهُ عَنْهُ أنَّ رسولَ اللهِ ﷺ قَرأَ في رَكْعَتَي الْفَجْرِ: ﴿ قُلۡ يَٰٓأَيُّهَا ٱلۡكَٰفِرُونَ ﴾ و ﴿ قُلۡ هُوَ ٱللَّهُ أَحَدٌ ﴾ رواه مسلم.

1108. హజ్రత్ అబూహురైరా (రజి) చేసిన కథనం: దైవప్రవక్త (సల్లం) ఫజ్ర్ (వేళ చేసే) సున్నత్ (నమాజులోని) రెండు రకాతుల్లో 'ఖుల్‌యా అయ్యుహల్ కాఫిరూన్' మరియు 'ఖుల్‌హువల్లాహు అహద్' సూరాలు పఠించారు. (ముస్లిం)

*(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)*

١١٠٩ ـ وَعَنِ ابنِ عمرَ رَضِيَ اللهُ عنهُمَا قالَ: رَمَقْتُ النَّبيَّ ﷺ شَهراً وكان يَقرأُ في الرَّكْعَتَيْنِ قَبْلَ الْفَجْرِ: ﴿ قُلۡ يَٰٓأَيُّهَا

1109. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: నేను దైవప్రవక్త (సల్లం)ను నెలరోజులపాటు పరిశీలనగా చూశాను: ఆయన ఉదయపు నమాజుకు

ముందు రెండు రకాతుల్లో 'ఖుల్‌యా అయ్యుహల్ కాఫిరూన్' మరియు 'ఖుల్ హువల్లాహు అహద్' సూరాలు పఠించే వారు. (తిర్మిజీ-హసన్)

ٱلْكَٰفِرُونَ ﴾ وَ: ﴿ قُلْ هُوَ ٱللَّهُ أَحَدٌ ﴾. رَوَاهُ الترمذي وقالَ : حديثٌ حَسَنٌ.

(సుననె తిర్మిజీలోని నమాజ్ ప్రకరణం)

## ముఖ్యాంశాలు

ఫజ్ర్ వేళ చేయబడే సున్నత్ నమాజులో ఏ సూరానయినా పఠించవచ్చు. కాని పైన పేర్కొనబడిన ఆయతులను లేక, సూరాలను పఠిస్తే, దైవప్రవక్త సంప్రదాయాన్ని అనుసరించి నట్లవుతుంది. ప్రతి ముస్లిం దైవప్రవక్త సంప్రదాయాన్ని అనుసరించటానికి, దానివల్ల లభించే పుణ్యాన్ని పొందటానికి కృషి చేయాలి. ఈ హదీసు ద్వారా నమాజులో ఒకే సూరాని చాలాకాలం పాటు పఠిస్తూ ఉండవచ్చని కూడా బోధపడుతోంది.